SUPER EXCLUSIVE


# తెలంగాణ క్యాపిటల్

EVENING EDITION

www.telanganacapitalnews.com

22.06.2024




జేసీబీ ద్వారా టిప్పర్లోకి మట్టిని నింపుతున్న వైనం..

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట/బెజ్జంకి)**

పత్రికల్లో ఎన్ని వార్తలు ప్రచురించినా.. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా.. మానకొండూర్ నియోజకవర్గంలో అక్రమ మట్టి దందా మాత్రం ఆగడం లేదు. అర్ధ రాత్రుల్లో వందలాది లారీలతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగా పర్యావరణానికి ముప్పు తెస్తున్నా అక్రమార్కుల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. పైగా అమ్యామ్యాలు పుచ్చుకుంటూ వారికే వంతపాడుతున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున మట్టి దందా నడుస్తున్నా.. యథేచ్ఛగా లారీలు రోడ్లపై తిరుగుతున్నా వారికి కనిపించడం లేదంటే అందులో ఉన్న లొసుగు ఏంటో అర్థం చేసుకోవచ్చు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులు సైతం పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు.. అక్రమార్కులు సైతం జానెడంత లోతు.. మూరెడంత పొడవు అన్నట్లుగా పర్మిషన్ తీసుకొని.. కొండంత తవ్వుతున్నారు. ఏమైనా అంటే తమకు పర్మిషన్ కాపీ ఉందంటూ చూపుతూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.




# చెరబట్టి..

పెద్దపెద్ద లారీల్లో తరలిస్తూ పర్యావరణానికి ముప్పు తెస్తున్న వైనం

ఉమ్మడి జిల్లాలో కోట్లు గడిస్తున్న అక్రమార్కులు


- చెరువుల నుంచి ఆగని మట్టి అక్రమ రవాణా
- మట్టి దందాను పట్టించుకునే వారే లేరా..?
- ఇష్టారాజ్యంగా రోజుకు వందల ట్రిప్పుల్లో తరలింపు
- పర్మిషన్ జానెడంత.. తవ్వేది కొండంత..!
- లైట్ తీసుకుంటున్న రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ విభాగాలు
- పోలీసులు సైతం అటువైపు చూడని వైనం

## పర్మిషన్ ఎంత..? తీసేదెంత?

చెరువులో మట్టిని పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తూ లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు. అధికారులు ఒక్కో ట్రిప్పుకు దాదాపు వేల రూపాయలు తీసుకుంటున్నారని, అందులో కొంత పైస్థాయి అధికారులకు వాటా పోతోందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. పర్మిషన్ లేకుండా మట్టి దందాను కొనసాగిస్తున్నా అటు వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ చెరువులోనైనా మట్టిని తీసేందుకు వారం రోజుల వరకే పర్మిషన్ ఉంటుంది. కానీ రోజుల తరబడి తోడుతూనే ఉంటారు. అందులోనూ.. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే మట్టి తరలించాలని నిబంధన ఉంటుంది. కానీ.. అర్ధ రాత్రుల్లో ఆ దందా మరింత ఎక్కువగా నడిపిస్తున్నారు. ఒకవేళ పర్మిషన్ తీసుకున్నప్పటికీ నిబంధనల ప్రకారం వెయ్యి క్యూబిక్ లేదా రెండు వేల క్యూబిక్‌లకు పాలకులు ఇస్తారు. అంతకుమించి తోడేందుకు వారికి ఎలాంటి హక్కు ఉండదు. కానీ.. నిబంధనలన్నింటినీ బేఖాతరు చేస్తూ లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా తోడేస్తున్నారు. వీరు తీసుకున్న పర్మిషన్‌కు సుమారు 50 లారీల ట్రిప్పులతో కథ ముగుస్తుంది. కానీ.. ఈ అక్రమార్కులు మాత్రం రోజుల తరబడి తరలిస్తూనే ఉన్నారు. రోజుకు సుమారు 200 నుంచి 300 లారీల్లో మట్టిని కొడుతున్నారు. అయితే.. దీనికి సంబంధించి అధికారులు కానీ, పంచాయతీ పాలకవర్గం కానీ బిల్స్ మెయింటెన్ చేయడం లేదు. రోజుకు ఎన్ని లారీలు పోతున్నాయి..? వాటి నంబర్లు ఏంటి..? అనేది నోట్ చేయాలి. లారీ ఏ టైమ్‌లో వచ్చింది..? ఏ టైమ్‌లో బయటికి వెళ్లింది..? అనేది కూడా రికార్డు చేయాలి. కానీ.. ఈ నిబంధనలు ఇక్కడ అమలు కావడం లేదు. మరోవైపు.. వే బిల్లులు లేకుండా తరలిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

# చెరబట్టి..

SUPER EXCLUSIVE


GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE ASST. DIRECTOR OF MINES & GEOLOGY:: RAJANNA SIRICILLA
(PRESENT: SRI S.KRANTHI KUMAR, M.Sc.(Tech), ASSISTANT DIRECTOR (I/c))

Proceedings No.708/TP/Gravel/2024 Dt.19.06.2024

Sub: Mines and Quarries - Temporary Permit - Grant of Temporary permit for Gravel for a quantity of 300 MT from Survey No.253 (Patta. Land) over an extent of 0.091Hectores Muskanipet Village, Ellanthakunta Mandal, Rajanna Siricilla District in favour of Sri S.Madhukar Reddy–Temporary permission-Orders issued - Reg.

Ref: 1. Online application No. TP12080014,dt:05.06.2024 through Departmental Website from Sri S.Madhukar Reddy.
2. Memo No.1106/TP4/KNR/2024, Dt.18.06.2024 of the Deputy Director of Mines & Geology, Warangal.
3. Temporary Permit request on 19.06.2024 through online (TP ID No.TP12080009).

****

ORDER:

Through the reference 1st cited, Sri S.Madhukar Reddy has filed an application for grant of temporary permit for Gravel/Soil/Erarth for a quantity of 300 MT from the above subject area to the Dy. Director of Mines & Geology, Warangal while uploading the required documents. In this connection, the DDM&G, Warangal while forwarding the application through departmental website and instructed this office to inspect the applied area and submit recommendations for issue of temporary permit in favour of the applicant.

Accordingly, this office technical staff has conducted inspection of the area on 12.06.2024 jointly with the officials of the Revenue department. Based on their inspection and survey reports, this office has submitted the temporary permit proposals to the DDM&G, Warangal through departmental website while uploading the recommendation report and other required documents vide this office Lr.No.708 TP/Gravel/2024, and Dt.15.06.2024 for grant in favour of the applicant.

In the reference 2nd cited, based on this office report, the Dy. Director of Mines &Geology, Warangal has granted temporary permit for excavation and transportation of Gravel/Soil for a quantity of 300 MT from Survey No.253 (Patta. Land) over an extent of 0.091Hectores Muskanipet Village, Ellanthakunta Mandal, Rajanna Siricilla District in favour of Sri S.Madhukar Reddy subject to the adherence of provisions notified in S.O.3840(E) Ministry of Environment Forest and Climate Change Dt: 30-08-2023 (Government of India) and also Office Memorandum issued in Lr.No.F.No.3-70/2020-IA.III[141127] Dated: 8th August, 2023 As (6) Extraction or sourcing or borrowing of ordinary earth for the linear projects such as roads, pipelines, etc. shall be subject to compliance of standard operating procedures and environmental safe guards issued in this regard from time to time under Rule 9(ii)&(iv) of TSMMC Rules,1966 duly collecting the entire seigniorage fee along with DMFT, SMET, Permit fee as per the G.O.Ms.No.21,Dt.31.03.2022 and Income Tax in advance for a period of maximum 60 days.

In this regard vide reference 3rd cited, Sri S.Madhukar Reddy has applied temporary permit for issue of 300 MT of Gravel/Soil from the above subject area by paying of required amounts through online for Rs.6000/- towards Seigniorage Fee, Rs.4800/- towards Permit fee (0.8 times of S-fee), Rs.1800/- towards D.M.F, Rs.120/- towards SMET and Rs.120/- towards Income tax vide Bank Transaction No.ZSBI2083689677, Dt.19.06.2024 and requested this office to issue the Temporary Permit for a quantity of 300 MT from the above subject Patta.Land while enclosing the payment receipt.


In view of the above circumstances, the Temporary Permission is here by accorded for Extraction and transportation of of Gravel/Soil for a quantity of 300 MT from Survey No.253 (Patta. Land) over an extent of 0.091Hectores Muskanipet Village, Ellanthakunta Mandal, Rajanna Siricilla District in favour of Sri S.Madhukar Reddy.

The Temporary permit is valid from 19.04.2024 to 08.07.2024 (20 days only) for a quantity of 300MT of Gravel/Soil with following conditions:

1. The temporary permit holder should extract and transport the mineral by himself within the following UTM geo-coordinates only which were furnished by the Mandal Surveyor.

| S.No | Latitudes | Longitudes |
|---|---|---|
| 1 | 285704. 03'' E | 2024347. 69'' N |
| 2 | 285716. 67'' E | 2024339. 63'' N |
| 3 | 285751. 67'' E | 2024388. 37'' N |
| 4 | 285739. 02'' E | 2024396. 43'' N |

Contd..


//2//

2. The temporary permit holder is informed that no revalidation of permit is considered.
3. The temporary permit holder is liable for carrying quarry operations as per the provisions of TSMMC Rules, 1966.
4. The temporary permit holder should maintain correct account at quarry site and use proper online transit forms issued by this office while dispatching the minor mineral. After completion of the permitted quantity or period, the permit together with used transit forms should be surrender to this office along with statement (Sl.No., Vehicle No., Transit Form No., Quantity, Date of Dispatch and Name & Address of consignee).
5. The temporary permit holder should maintain safe margin from the adjacent patta lands.
6. The temporary permit holder should erect the boundary pillars around the granted area.
7. The temporary permit holder is directed to excavate the Gravel/Soil in a systematic manner without causing any damage to the public structures and other properties of public works department.
8. The TP holder shall extract the mineral within the Survey No.253 (Patta. Land) over an extent of 0.091Hectores Muskanipet Village,Ellanthakunta Mandal, Rajanna Siricilla District.
9. The TP holder shall transport the Gravel/Soil by generating the online transit forms/way bills through departmental website www.mines.telangana.gov.in.
10. The TP will be cancelled, if any violations are noticed.

NOTE:- The temporary permission is liable for cancellation should it be found that it was grossly inequitable or was made under a mistake of fact or owing to miss-representation or fraud or in excess of Authority.

Asst. Director of Mines & Geology (I/c),
Rajanna Siricilla.

To,
Sri Singireddy Madhukar Reddy, S/o. S. Narsimhareddy,
H.No:2-87/2/A, Muskanipet Village,
Ellanthakunta Mandal,
Rajanna Siricilla District–505 402

Copy submitted to the Director of mines and Geology, Hyderabad for favour of kind information.
Copy submitted to the Deputy Director of mines and Geology, Warangal for favour of kind information.
Copy to the Tahsildar, Ellanthakunta Mandal for information.
Copy to the SHO, Ellanthakunta PS for information.


సంబంధిత కాంట్రాక్టర్ తీసుకున్న పర్మిషన్ కాపీలు.. కానీ కాపీల్లో చూపినట్లు కాకుండా ఎన్నో రెట్లు ఎక్కువగా తోడుతున్నారు..

## ఇల్లంతకుంటలో ఇలా..

సర్వే నెం 253, ఓ/ఈలో ఉన్న క్వారీ లీజు నుండి 300.000 MT గ్రావెల్‌ను తరలించడానికి మధుకర్ రెడ్డికి తాత్కాలిక అనుమతి మంజూరు చేయబడింది. 0.091 (హ) జిల్లా ఇల్లంతకుంట మండలం రాజన్న (సిరిసిల్ల) ముస్కానిపేట గ్రామంలో రూ.6,000 కింది షరతులకు లోబడి, పేర్కొన్న పరిమాణంపై సెజినియోరేజ్ రుసుము చెల్లించారు. తాత్కాలిక అనుమతి 19 జూన్ 2024 నుండి చెల్లుబాటు అవుతండగా.. 8 జూలై 2024న గడువు ముగుస్తుంది. అయితే.. ఈ పర్మిట్ ఎవరికి కూడా ట్రాన్స్‌ఫర్ చేయడానికి లేదు. అంతేకాకుండా.. రోడ్డు మార్గంలోనే బుకింగ్ కోసం ఖనిజాన్ని తీసుకురావాల్సి ఉంటుంది. రవాణాదారు పేరు, పంపిన తేదీ మొదలైన వివరాలపై సంతకం చేయాలి. పంపిన వివరాలతో పాటుగా పంపిన చివరి, సరుకు పంపిన తర్వాత ఒక వారంలోపు డిపార్ట్‌మెంట్‌కు పంపిన పరిమాణం అందించాలి. ఆ తర్వాత పర్మిట్ సరెండర్ చేయబడుతుంది. పర్మిట్ హోల్డర్ ఎగ్జిక్యూటివ్ సిబ్బందిని మరియు గనులు అండ్ జియాలజీ శాఖ అధికారులను అన్ని దశలలో మైనర్ మినరల్‌ని తనిఖీ చేసే అధికారం ఉంటుంది. విక్రయ పత్రాల పరిశీలన,




చెక్కు కొలత ఆధారంగా సెగ్నియరేజ్ రుసుము వ్యత్యాసం ద్వారా మొత్తాన్ని క్లెయిమ్ చేసే హక్కు డిపార్ట్‌మెంట్‌కు ఉంటుంది. ఈ షరతుల్లో దేనినైనా పాటించడంలో వైఫల్యం చెందితే పర్మిట్‌ను ఉపసంహరించుకోవడానికి లేదా దానిని రద్దు చేసే అధికారం కూడా ఉంటుంది. అయితే.. ఇక్కడ తీసుకున్న పర్మిషన్‌కు, తరలిస్తున్న మట్టి లారీల ట్రిప్పులకు పొంతన లేకుండా పోయింది. ఇక్కడి కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వందల సంఖ్యలో లారీల్లో తరలిస్తున్నా ఇంతవరకు అక్కడి మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అటువైపు వెళ్లడం లేదు.


GOVERNMENT OF TELANGANA
ASSISTANT DIRECTOR OF MINES & GEOLOGY RAJANNA-SIRISILLA
TEMPORARY PERMIT OF DISPATCH OF MINOR MINERAL
(UNDER RULE - 9(iv) of TSMMC Rules 1966)

PHolder ID : TP12080009
Permit No : T12RAJ0007
Date:19 Jun 2024

Temporary Permit is hereby granted to Sri.MADHUKAR REDDY to dispatch of 300.000MT of Gravel from the quarry lease situated in survey No 253 , o/e. 0.091 (Ha) in Muskanipet village Illanthakunta Mandal RAJANNA(SIRISILLA) District in consideration of payment of sum of Rs. 6000.00 being the seginiorage fee on the said quantity, subject to the following conditions:

1. The Temporary Permit is valid from this day 19 Jun 2024 and shall expire on 08 Jul 2024
2. The Permit is not transferable.
3. The Mineral shall be brought for booking at By Road
4. The Permit shall be surrenderd after the quantity noted there in dispatched to the Department within a week after the last consignment of dispatch along with the dispatch particulars by signing the details of the name consignee, the date of dispatch etc.
5. Holder of the permit shall allow the executive staff and the officers of the Department of Mines & Geology to inspect and Check Measure the Minor Mineral in all stages of Movement.
6. The Department has the right to claim amount by way of difference of seigniorage fee based on the scrutiny of the sale documents and the check measurement.
7. Failure to comply with any of the above conditions shall entitle withdrawal of the permit or cancellation of the same.
8. All Work places shall have adequate arrangements to provide sanitizers, water and Soap to wash hands at convenient places 24X7.
9. All Workers/employees shall wear standard masks without fail.
10. All Workers/employees shall maintain social distancing of more than two meters from each other.

Issued By.
Name : S. Kranthi Kumar
Designation : ASSISTANT GEOLOGIST / ADM&G(I/c)
Office : RAJANNA-SIRISILLA

Note : This is a Digitally Signed Certificate, doesn't require physical signature.

Asst. Director of Mines & Geology (I/c)

## అన్ని చెరువులపై కన్ను..

మట్టి దందాతో భారీ ఎత్తున లాభాలు వస్తుండంతో అక్రమార్కుల కన్ను మానకొండూర్ నియోజకవర్గంలోని మెజార్టీ చెరువులపై పడింది. దాంతో ఇష్టారాజ్యంగా దరఖాస్తులు చేస్తూ.. పరిమితికి మించి తవ్వుతూ కోట్లు గడిస్తున్నారు. ప్రధానంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామ చెరువు నుండి బెజ్జంకి మండలం మీదగా శనిగరంకు తరలిస్తున్నారు. పర్మిషన్ కాపీ చూపెట్టి మరీ కెపాసిటికి మించి తరలిస్తూ దోచుకుంటున్నారు. మొన్న బెజ్జంకి మండలం తోటపల్లి చెరువులో.. ఇప్పుడు ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట చెరువులో ఇలా ప్రతీ మండల చెరువును చెరబట్టి.. తూతూ మంత్రంగా అనుమతి ఉన్నట్టు తీసుకొని దొడ్డిదారిన అక్రమ దందా నడిపిస్తున్నారు.

## ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలకు..

ముఖ్యంగా ఈ మట్టి దందా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోందనే చెప్పాలి. మట్టి దందా చేసే అక్రమార్కులు చెరువులను టార్గెట్ చేశారు. అటు.. చెరువుల్లో నుంచి తీసిన మట్టిన కేవలం ఆయా గ్రామాల్లోని రైతుల వ్యవసాయ పొలాలకు మాత్రమే తరలించాలని నిబంధనలు చెప్తున్నాయి. కానీ.. రైతులకు ఇస్తే తమకేమి వస్తుందనుకొని ఫ్యాక్టరీలకు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. అంతేకాదు.. ఉమ్మడి జిల్లాను దాటి హైదరాబాద్ వరకు సరఫరా చేస్తున్నట్లుగా టాక్ నడుస్తోంది. పెద్దపల్లి జిల్లాలోని పలు చెరువుల్లోనూ అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్నది. మంథని, రామగుండం నియోజకవర్గాల్లోని చెరువుల్లోనూ ఇష్టారాజ్యంగా తోడుతున్నారు. రాజకీయ అండదండలతో చెరువులను దక్కించుకున్న ఇటుక బట్టీల యజమానులు అనుమతులకు మించి మట్టి తీసి చెరువులను కొల్లగొడుతున్నారు. ఇటుక బట్టీలకు శనిగరం టు హైదరాబాద్‌కు తరలిస్తున్నారా అనే అనుమానాలు ఉన్నాయి.

## మంత్రి కూడా ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వం

బహిరంగాంగా ప్రభుత్వ ఆధీనంలో ఉండే చెరువులు, కుంటల్లో పూడికతీతకు అనుమతిస్తూ జారీ చేసిన ప్రొసిడింగ్ కాపీలు మాత్రం బయటకు ఇవ్వడానికి ఇరిగేషన్ అధికారులు నిరాకరిస్తున్నారు. పబ్లిక్ ప్రాపర్టీ విషయంలో వారు ప్రైవేటు వ్యవహారాలు చక్కబెడుతున్నారన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో అధికారులు చెప్తున్న ఈ సమాధానం విస్మయపరుస్తోంది. ప్రొసిడింగ్స్ కాపీలు మంత్రి అడిగినా ఇవ్వమని.. అవసరమైతే చూపిస్తామని ఇరిగేషన్ అధికారి చెప్తున్న సమాధానం విడ్డూరంగా ఉంది. మంత్రికి కూడా ప్రొసీడింగ్స్ ఇవ్వమని సదరు అధికారి చెప్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రొసిడింగ్స్ ఇరిగేషన్ అధికారులు తమ ఫైళ్లకే పరిమితం చేస్తే మట్టి తరలించుకపోయే వారు ఎలా పూడిక తీస్తారోనన్నదే అంతు చిక్కకుండా పోతోంది.

## అధికారుల పర్యవేక్షణ ఏదీ..?

అయితే.. చెరువులు, కుంటల్లో తవ్వకాలకు సంబంధించిన అనుమతులు ఇచ్చినప్పుడు నీటి వనరులు అస్థిత్వం కోల్పోకుండా ఉండేందుకు ఆయా శాఖలకు సంబంధించిన యంత్రాంగం పర్యవేక్షణ కూడా ఉండడం లేదని తెలుస్తోంది. చెరువుల్లోకి వెళ్లి ఇష్టారీతిన మట్టి తవ్వకాలు చేసుకుని పోతుండడం వల్ల భవిష్యత్తులో మట్టి తవ్వకాల ప్రభావం చెరువులపై తీవ్రంగా పడే ప్రమాదం లేకపోలేదు. చెరువు కట్ట, తూముల వద్ద తవ్వకాలు జరిపినట్టయితే వర్షాకాలంలో వచ్చే వరద ఉధృతితో కొట్టుకపోయే ప్రమాదం ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా నష్టమే ఎక్కువగా ఉంటుంది. అటు చెరువులు, కుంటలు దెబ్బతినడం వల్ల వాటి రిపేర్లకు అయ్యే నిధుల భారం ప్రభుత్వంపై పడనుంది. అలాగే చెరువుల కట్టలు కానీ తూములు కాని వరద ఉధృతికి తెగిపోయినట్టయితే దిగువన ఉన్న పంటలు కూడా మునకకు గురై రైతులు కూడా నష్టపోయే ప్రమాదం లేకపోలేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని పూడిక మట్టి తవ్వకాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాల్సి ఉన్నప్పటికీ అలాంటి చర్యలు ఏమీ తీసుకోనట్టుగా తెలుస్తోంది. అంతేకాకుండా ఒక మీటరు మించి లోతున మట్టి కోసం తవ్వకాలు జరకూడదన్న నిబంధనలు ఉన్నందున ఆ మేరకే తవ్వకాలు జరుపుతున్నారా..? లేక నిబంధనలు అతిక్రమిస్తున్నారా..? అన్న విషయంపై పర్యవేక్షించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఓవర్ లోడ్, సాయంత్రం తరువాత మట్టి తవ్వకాలు జరపడం వంటి నిబంధనలు, వే బిల్లులు ఇవ్వడం వంటి చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాల్సి ఉన్నా అలాంటి చొరవ మాత్రం తీసుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### ఓవర్ లోడ్.. ఓవర్ స్పీడ్..

ఇవన్నీ ఇలా ఉంటే.. రాత్రిళ్లు లారీల డ్రైవర్లు లారీలను ర్యాష్‌గా డ్రైవ్ చేస్తున్నట్లుగా ప్రజలు అంటున్నారు. ఓవర్ స్పీడ్‌లో వెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా లారీ కెపాసిటికి మించి ఓవర్ లోడ్‌తో తీసుకున్నట్లుగానే చెప్తున్నారు. గ్రామంలోకి వచ్చినప్పటికి కూడా తమ స్పీడ్‌లో మార్పు ఉండడం లేదని అంటున్నారు. అటు పంచాయతీలకు పాలకవర్గం కూడా లేకపోవడంతో మట్టి దందా కొనసాగిస్తున్న అక్రమార్కులకు మరింత కలిసొచ్చింది. అడ్డుకునే వారు లేక.. అడ్డు చెప్పే వారు లేక.. వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా సాగిస్తున్నారు. పట్టించుకోవాల్సిన స్పెషల్ అధికారులేమో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు రూ.500 వరకు కమీషన్ తీసుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# జస్ట్ మిస్..

## జగిత్యాల జిల్లాలో సంచలనం
## ఏసీబీకి చిక్కకుండా తప్పించుకున్న ఎస్సై..?

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, జగిత్యాల: ఏసీబీ అధికారులకు చివరి క్షణంలో చిక్కకుండా తప్పించుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఇసుక ట్రాక్టర్ల యజమానుల నుండి డబ్బులు తీసుకునే క్రమంలో ఏసీబీ అధికారులు పట్టుకోవాలని చూడగా ఎస్సై త్రుటిలో తప్పించుకున్నారు. జగిత్యాల జిల్లాలోని రాయికల్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఇసుక ట్రాక్టర్ల రవాణా విషయంలో చోటు చేసుకున్న లావాదేవీల్లో అక్కడి ఎస్సైకి రూ.25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. మధ్యవర్తి ద్వారా ఈ డబ్బులు ఇచ్చేందుకు నిర్ణయం జరగగా డబ్బులు తీసుకుంటున్న క్రమంలో ఎస్సైని రెడ్ హ్యాండెడ్‌గా పట్టివ్వాలని బాధితులు నిర్ణయించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో శుక్రవారం రాత్రి 11 గంటల నుండి 12 గంటల ప్రాంతంలో బాధితులు, ఏసీబీ అధికారులు స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే.. ఎస్సైని పోలీస్ స్టేషన్‌కు పిలిపించగా ఆయన స్టేషన్‌కు చేరుకున్న తరువాత ఏసీబీ అధికారులను గమనించారు. ఆ వెంటనే ఎస్సై అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోయారు. దీంతో అతన్ని పట్టుకోలేకపోయిన ఏసీబీ అధికారులు మీడియేటర్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఎస్సై ఆచూకీ కోసం ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్టుగా సమాచారం.




# మెగా జాబ్ మేళాను విజయవంతం చేయండి

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ఈనెల 25న మంగళవారం మెగా జాబ్ మేళాను తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసినట్లు, దీనిని నియోజక వర్గంలోని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరినారు. ఆయన శనివారం తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తో మాట్లాడుతూ 60 కి పైగా కంపెనీలు, సుమారుగా ఐదు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు తెలిపినారు. రిజిస్ట్రేషన్ కొరకు లింకు https://forms.gle/aWH1uo5poS6RrT ద్వారా రిజిస్ట్రేషన్ ఫారం పూరించాలన్నారు. ఏలాంటి విద్యార్హత లేనివారికి సైతం ఉద్యోగాలు ఉంటాయని తెలిపారు . డిప్లమా చేసిన వారు, బీఫార్మసీ, ఎంఫార్మసీ, హోటల్ మేనేజ్మెంట్, డ్రైవర్లు, బీఈ , బీటెక్ , ఎంటెక్, బిఏ, బిఎస్సి, బీకాం, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ , పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసున్నవారు అర్హులని తేల్చి చెప్పారు. అభ్యర్థుల కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు 7288921431, 90300 47304 లను సంప్రదించవచ్చునని ఆయన స్పష్టం చేశారు. ఇట్టి అవకాశాన్ని నియోజక వర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# బండి ని కలిసిన బేగంపేట నేతలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్ జిల్లా కేంద్రానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కి వారు పుష్పగుచ్చాలను సమర్పించిన అనంతరం పెన్నులు, నోట్ బుక్‌లు ఇచ్చి అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర మల్లేశం గౌడ్, బీజేవైఎం మండల కార్యదర్శి గంప రవికుమార్ గుప్తా, బుర్ర క్రాంతి కుమార్, జంగిటి వెంకటరెడ్డి, అమర్నాథ్, పులి శ్రీకాంత్, జిల్లా అనిల్, గాండ్ల రవి, నాగరాజు, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు లక్షల విత్తన బంతులు తయారుచేసిన బ్లెస్సి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి బ్లెస్సి తన చిన్నతనం నుండే ఐదేళ్లుగా నేటికీ రెండు లక్షల అరవై వేల విత్తనాలను సేకరించి విత్తనబంతులు చేసి తన తండ్రి ప్రకృతి ప్రకాష్ సహాయంతో అడవులలో డ్రోన్ల ద్వారా వేయించింది..అదే లక్ష్యంతో ఈసారి ఒక లక్ష యాభై వేల విత్తనాలను సేకరించి తన తండ్రికి ఇవ్వాలని, తన కుటుంబమంతా ఈ ఏడాది ఆరు లక్షల విత్తన బంతులను అడవిలో వేసేందుకు విత్తన బంతులను సిద్ధం చేస్తుంది.బ్లెస్సి తన వంతు బాధ్యతగా విత్తన బంతులు తయారు చేయాలని, సమయం దొరికినప్పుడల్లా చెట్ల క్రింద రాలిన విత్తనాలను సేకరిస్తుంది.ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను మధ్యాహ్నం భోజనం, రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చడంతో, నాలుగవ తరగతి ప్రైవేట్ లో పూర్తిచేసి ఐదవ తరగతికి ప్రభుత్వ బడిలోకి పది రోజుల క్రితం జాయిన్ అయింది, తాజాగా ఈరోజు తాను చదువుకుంటున్న సుద్దాల ప్రభుత్వ ఎంపీపీఎస్ స్కూలు ఆవరణంలో వేప చెట్ల క్రింద రాలిన విత్తనాలను గత వారం రోజులుగా సేకరిస్తుంది. చెట్ల క్రింద రాలిన విత్తనాలను సేకరిస్తున్న బ్లెస్సిని ప్రధానోపాధ్యాయులు దేవేందర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గమనించి ఎందుకోసం ఈ విత్తనాలు సేకరిస్తున్నావని బ్లెస్సిని అడగగా, తల్లి మనకు రక్తం పంచి జన్మనిచ్చింది ఈ నేల మీద పడిన నాటి నుండి మనకు, చెట్లు తన ప్రాణ వాయువుతో మనకు జీవాన్ని పోస్తున్నాయని ఈ విత్తనాలను మళ్లీ అడవుల్లో చల్లుతామని భావితరాలు పచ్చగా జీవించాలని , నా తండ్రిని ఆదర్శంగా తీసుకొని బాధ్యతగా విత్తనాలు సేకరిస్తున్నానని, ఉపాధ్యాయులకు చెప్పింది.ఇంత చిన్న వయసులో, వయసుకు మించిన పని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ భావితరాలు పచ్చగా జీవించాలని విత్తనాలను సేకరిస్తూ బాధ్యతగా ముందుకు సాగుతున్న బ్లెస్సిని ప్రత్యేకంగా అభినందించి ఉపాధ్యాయులు సైతం ప్రకృతి దీవెనలు తెలియజేశారు

# నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోవాలి

## సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** జిలాల్లో నకిలి గల్ఫ్ ఏజెంట్ల మోసలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో గతంలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగిందని,నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతూ ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని,గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు నేరుగా పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా నుంచి ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడతాం అని , జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా నుండి ఉపాధి కోసం వెళ్ళే వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని, నకిలీ వీసాలు ఇచ్చి ,పాస్ పోర్ట్ లు దగ్గర ఉంచుకొని ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్ల పై జిలాల్లో గత సంవత్సరం 34 కేసులలో 38 మందిని అరెస్ట్ చేసి 09 మందిని జైలుకి తరలించడం జరిగిందని, ఈ సంవత్సరం 34 కేసులలో 58 మందిని అరెస్ట్ చేసి ఇద్దరిని జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఉపాధి కోసం గల్ఫ్ వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

# రేవంత్ రెడ్డి, పొన్నంల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులందరికీ, రెండు లక్షల రూపాయల లోపు రైతు రుణమాఫీ చేస్తామని, నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు, పలువురు కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమం శనివారం మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం కేబినెట్ లో శుక్రవారం రైతు రుణమాఫీ చేయనున్నట్లు ప్రకటించడం సంతోషకరమని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే చేసి తీరుతుంది అనడానికి ఇదొక ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ జాతీయ స్థాయికి ఎంపిక

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల విద్యార్థి జక్కని హేమంత్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తయారుచేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ఎగ్జిబిట్ ఇన్స్పైర్ మానాక్ జాతీయ స్థాయికి ఎంపికైంది. నేతన్నల కష్టాలకు పరిష్కారం చూపేది గా తయారుచేసిన ఈ ఎగ్జిబిట్ గతంలో పలువురి మన్ననలు పొందింది. ఈరోజు జాతీయస్థాయికి ఎంపిక కావడంపై జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ విద్యార్థిని, గైడ్ టీచర్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయస్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు.

# అప్పుల బాధతో నేత కార్మికుడి ఆత్మహత్య



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్‌కు చెందిన కుడిక్యాల నాగరాజు (45 సం ) అనే వ్యక్తి అప్పుల బాధతో బాత్రూంలో వాడే యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరమగ్గాలు (పవర్లూమ్) నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న నాగరాజు గత ఆరు నెలలనుండి ఉపాధి లేకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పునుకున్నాడు. నాలుగు లక్షల అప్పు అయ్యిందని, ఫస్ట్ ఇయర్ చదువుతున్న అబ్బాయికి కాలేజి ఫీజు ఎలా కట్టాలని తీవ్ర ఆందోళనకు గురైనట్లు బంధువులు తెలిపారు.





# ముంచుకొస్తున్న ముప్పు

## శిథిలావస్థ వంతెనలతో వాహనదారులకు తంటా

### వర్షాకాల ప్రారంభంతో భయపడుతున్న వాహనదారులు

### బిక్కుబిక్కుమంటూ చేస్తున్న ప్రయాణం

### ప్రధాన వంతెనలే.. ప్రధాన సమస్యగా మారిన వైనం

### రామడుగు వంతెన ప్రారంభించాలని అంటున్న వాహనదారులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** వర్షాకాలం మొదలైందంటే చాలు రామడుగు మండలంలో వరద నీటితో వాహనదారులకు పెద్ద సమస్యగా మారింది. నిత్యం జగిత్యాల జిల్లా పెగడపల్లి నుండి కరీంనగర్ వైపు ప్రధాన రహదారి వెంబడి 30 నిమిషాలకు ఒక బస్సు నడుస్తుంది అంటే కూలి, చిన్నపాటి ఉద్యోగాలు చేసుకునే వారు ఎక్కువ ఉన్నారు. వారి రోజువారి కూలీ కోసం నిత్యం కరీంనగర్ వెళ్లే వారు ఈ రెండు ప్రధాన వంతనాలు దాటితేనే వారి పొట్ట గడుస్తుంది.కానీ ఇప్పుడు వారికి ప్రధాన రహదారి వెంబడి ఉన్న వంతెనలతో పెద్ద తలనొప్పి వచ్చి పడ్డది.గుండి గ్రామంలో ఆనాటి కాలంలో నిర్మించిన వంతెన ఎప్పుడో శిథిలావస్థకు వచ్చి వంతెన కింది భాగంలో ఇనుప రాడ్లు తేలాయి. గత సంవత్సరం వర్షాకాలం లో చెరువులోని వర్షపు నీరు కాస్త మత్తడి దూకి ఏకంగా శిథిలావస్థలో ఉన్న వంతెన పైనుండే వెళ్లడంతో రాకపోకలకు పెద్ద ఎత్తున అంతరాయం కలిగింది.దీనిపై కరీంనగర్ వెళ్లే ప్రజలు నిత్యం ఈ వంతెన పై నుండి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇట్టి సమస్యను గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో అప్పటి ప్రభుత్వం 2.15 కోట్ల అంచనా వ్యయంతో 2023 ఆగస్టు 28న శిలాఫలకం వేసి పనులు ప్రారంభిస్తామని చెప్పు కొచ్చి పది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా తీయని పరిస్థితి నెలకొన్నది.దీంతో ప్రభుత్వం మారడంతో వంతెన పనులు ఈ అలాగే నిలిచిపోయాయి. ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమైనందున మళ్లీ వాహనదారులకు అదే సమస్య వచ్చి పడింది.





### మండల కేంద్రంలో అదే పరిస్థితి..

రామడుగు మండల కేంద్రంలో ఆనాటి కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు వచ్చి వంతెన మొత్తం కింది భాగంలో ఇనుప రాడ్లు తేలి వాహనాలు వెళుతుండగా వంతెన వైబ్రేషన్ వస్తున్నాయని ఆ వంతెన పై పై వెళ్లే వాహనదారులు చెబుతున్నారు.గత వర్షాకాలంలో కూడా ఈ వంతెన పై నుండి వరద ఉధృతి తీవ్రస్థాయిలో వంతెన పై నుండి వెళ్లడంతో నాలుగైదు రోజులు కరీంనగర్ వెళ్లే వాహనదారులకు రాకపోకలు అధికారులు నిలిపివేశారు. ఇదిలా ఉండగా దీనికి కూత వేటు దూరంలో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 7 కోట్ల 90 లక్షల వ్యయంతో నిర్మించిన భారీ వంతెన నేటికి భూ బాధితుల వద్ద నుండి భూసేకరణ అధికారుల నిర్లక్ష్యంతో చేపట్టకపోవడంతో వంతెన పనులు పూర్తయిన నేటికీ ప్రారంభించలేకపోతున్నారంటే అధికారుల తీరుపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా శిథిలావస్థలో ఉన్న వంతెన పైనుండి అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్లు నిత్యం వెలుతుండడంతో వంతెన కింది భాగంలో పూర్తిగా దెబ్బ తిన్నది. గత మూడు నెలల క్రితం ఇప్పటి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సప్తతి వచ్చి వంతెన ఇరువైపులా భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సమీప గ్రామ ప్రజలు వాపోతున్నారు.

### పరిష్కారం ఇంకెన్నడు..?

ప్రారంభం కానీ వంతెనలతో వాహనదారులకు ప్రతి వర్షాకాలంలో తిప్పలు తప్పడం లేదు. కరీంనగర్ వెళ్లి పని చేసుకుందామంటే వర్షాకాలంలో అవస్థలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.గుండి వంతెన ప్రారంభిస్తామని పది నెలలు గడిచిన ఇంకా పనులు ప్రారంభించకపోవడంతో అధికారుల తీరుపై వాహనదారులు విరుచుకు పడుతున్నారు.వర్షాకాలం ప్రారంభమైనందున పాత వంతెనపైన మట్టి కూయడంతో చిన్నపాటి వర్షానికి వాహనాలు వెళ్లకుండా బురదమయం అవుతుండడంతో వంతెన దాటడానికి తీవ్ర అవస్థలు పడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని గుండి వంతెన పనులు ప్రారంభించి అలాగే రామడుగు మండల కేంద్రంలోని పూర్తిచేసిన వంతెనకు ఇరువైపులా భూసేకరణ పూర్తి చేసి వంతెన ప్రారంభించాలంటున్నారు. రామడుగు వంతెన భూసేకరణ విషయమై స్థానిక ఎమ్మార్వోను ఫోన్లో సంప్రదించగా స్పందించలేకపోయారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రెండు వందల పై ప్రత్యేక దృష్టి సాధించి వాహనదారుల, గ్రామస్తుల చిరకాల వాంఛ నెరవేర్చాలని కోరుతున్నారు.



## గౌరవెల్లి ప్రాజెక్టుపై పొన్నం సమీక్ష

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిద్దిపేట:** సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరితో కలిసి గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణంపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం 95% పూర్తయినందున గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చుటకు పంట పొలాలకు త్వరగా సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణాలకు అవసరమైన అక్కన్నపేట మండలంలో 132 ఎకరాలు, హుస్నాబాద్ మండలంలో 235 ఎకరాలు మరియు కోహెడ మండలంలో 304 ఎకరాల భూమి సర్వే మరియు పెగ్ మార్కింగ్ ను జులై 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మళ్లీ జూలై 11వ తేదీన సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు కింద కవర్ కాని హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు, దేవాదుల, రంగనాయకసాగర్ ల ద్వారా సాగునిరందించేందుకు ప్రణాళికలు వేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియా పర్యాటకరంగ అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతమని, గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియాలో ప్రభుత్వ భూములను గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. అదేవిదంగా హుస్నాబాద్ ప్రాంతంనుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా మత్స్య సంపదను అభివృద్ధి పరిచేలా చెర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశంను ఆదేశించారు.

## జిల్లా విద్యాధికారిని సన్మానించిన వ్యాయామ ఉపాధ్యాయులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** వ్యాయామ ఉపాధ్యాయుల చిరకాల వాంఛ అయిన స్కూల్ అసిస్టెంట్(పి. డి ) పదోన్నతుల ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసినందుకు వ్యాయమ ఉపాధ్యాయులు గౌరవ జిల్లా విద్యాధికారి ఎ. రమేష్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వ్యాయమ ఏ రమేష్ కుమార్ వ్యాయమ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదోన్నతులు పొందిన పిడి లకు శుభాకాంక్షలు తెలియచేస్తూ విద్యార్థులను క్రీడలలో నైపుణ్యాన్ని పెంచి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్ర్యమంలో టీజీ పెట జిల్లా అధ్యక్షులు దుప్పటి రవికుమార్, జిల్లా ప్రధానకార్యర్శి నాంపల్లి శ్రీనివాస్,టి టి యు జిల్లా ప్రధానకార్యదర్శి తడుకల సురేష్, నూతనంగా పదోన్నతి పొందిన పీడీలు శ్యాంసుందర్, పర్శరాములు, శ్రీనివాస్, రాజశేఖర్, నరేష్, అజయ్ పాల్గొన్నారు.





## అదనపు నీటి ట్యాంక్ నిర్మాణానికి ఎంపీపీ భూమి పూజ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో తాగునీటి వర్ధంతి తీర్చడానికి అదనంగా 60 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి గాను మండల పరిషత్ అధ్యక్షురాలు కొప్పుల కీర్తి సురేష్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరికీ నీటి కొరత లేకుండా ఉండడానికి గాను, 60 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును , మిషన్ భగీరథ ద్వారా 30 లక్షల రూపాయలతో నిర్మించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో శనిగరం ఎంపీటీసీ కొంపల్లి స్వప్న శశిధర్ , మిషన్ భగీరథ డి ఈ రోహిణ , ఏఈ ప్రియాంక , పంచాయతీ కార్యదర్శి చంద్రం, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, కర్ర రవీందర్ ,గాదె శ్రీధర్, ఎండి రహీం, కర్ర బిక్షపతి, ప్రతాపరెడ్డి, అనిల్, తిరుపతి, రంగారెడ్డి, రాజ్ మహమ్మద్ , రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.